# శ్రీమద్రామాయణ సంజీవని

రచన :

అభినవ ప్రబంధకవిచంద్ర

విద్వాన్ జి.బాలన్న కవి



శ్రీ మద్రామాయణ సంజీవని
కృతికర్త : విద్వాన్ జి.బాలన్న కవి, యం.ఎ.,

కాపీరైట్స్ : రచయితవి

కాపీలు : 1000
ముద్రణ : 2022

వెల : రూ.100/-

ప్రతులకు : శ్రీమతి జి. హైమవతి
W/O జి.బాలన్న కవి
ఇంటి నెం. 80-63ఎ
కృష్ణానగర్, కర్నూలు - 518 002
సెల్ : 94918 53800

డి.టి.పి. డి.దస్తగిరి, సెల్: 9293124826

ముద్రణ : మౌనిఖ గ్రాఫిక్స్
హైదరాబాద్ 93910 41545

డాక్టర్॥ఎస్.షమీఉల్లా
తెలుగు ఉపన్యాసకులు
కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధర్మవరం.
సెల్: 9441178415

## ధర్మో రక్షతి రక్షితః

ఎవరు మీరిచటకు నేల నేగుదెంచినారొ యీ
యవని మిమ్ము నెప్డు గాంచనైతి మీరు దాల్చిన
ట్టివగు వస్త్రములు మృదుత ఘటించి యుండె సౌరభా
ల వితతులను జల్లు తను విలాస మేమనెద సుడీ.

ఇది ఋశ్యశృంగుడి ప్రశ్న, జీవితం; సమాజం వేధిస్తున్న తీరుకు ని నిదర్శనం. అంతు చిక్కని సమాధానాలకు; కవిలో జరిగే సంఘర్షణకు ని ఆరాటపు ప్రశ్న పై పద్యం.

సాధారణంగా రచన అయినా వ్యవస్థాత్మకమైన సమకాలీన మార్పుల్ని పరిస్థితుల్ని కాదని జీవించలేదు. ఎంతో కొంత వ్యవస్థాగతమైన మార్పుల్ని ఆయా రచనల్లో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రతి ఫలించకమానదు. ర పడకుండా జీవించ గలిగే పరిస్థితులు ఎదురైనప్పుడు, సమాజం ప్రమాదకరమైన పరిస్థితుల్లోకి జారిపోతున్నప్పుడు, అంతకంతకి దూరమై పోతున్న సంక్లిష్ట జీవ స్థితిని ప్రతిఘటించాలనే ప్రయత్నం జరుగుతున్నప్పుడు రచన రూప దిద్దుకొంటోంది. భౌతిక ప్రపంచం, మానసిక ప్రపంచం ఏ సామాజిక వ్యవస్థలో నైనా రెండు విభాగాలుగా దాగివుంటాయి. ఈ రెండింటికి అవినాభావ సంబంధం వుంటుంది.

మనం భౌతికంగా ఎంత అభివృద్ధి చెందినా, మానసిక ప్రపంచ విస్తృతం కాకపోతే అదెప్పుడూ హానికరమే. భౌతిక ప్రపంచంలో ఆర్థిక, రాజకీయ కోణాలు అగుపిస్తాయి. సాంస్కృతిక అంశాలు మానసిక ప్రపంచాన్ని తీర్చిదిద్దుతాయి, ఈ మొత్తాన్ని మార్చేది, మార్పించేది సాహిత్యం. సజీవ సాహిత్యం సజీవ ఆలోచనల్ని ప్రోది చేస్తుందనేది మనం మరువకూడదు. ఈ పరంపరలోని అంతర్భాగాలే మన యితిహాసాలు, ప్రస్తుత "శ్రీ మద్రామాయణ